క్లుప్తంగా

హోమియో మందుల పంపిణీ



నందిగామ: వేసవికాలంలో వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే తప్పనిసరిగా అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని పట్టణానికి చెందిన హోమియో వైద్యుడు బి.నరసింహారావు సూచించారు. పట్టణంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద శుక్రవారం వడదెబ్బ నివారణకు హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వడదెబ్బ నివారణకు ముందస్తు జాగ్రత్తగా హోమియో మందులు తీసుకోవాలని సూచించారు. సేవాసమితి సభ్యులు మహంకాళి వెంకన్న, ఊటుకూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం



వత్సవాయి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)ల విజయాన్ని కాంక్షిస్తూ మండలకేంద్రం వత్సవాయితోపాటు కంభంపాడు, మక్కపేట, మంగొల్లు గ్రామాల్లో ఆపార్టీ నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వత్సవాయి ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ సభ్యురాలు యేశపోగు దేవమణిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని పేర్కొన్నారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకోవాల్సిన ఆవశ్యతకను ఓటర్లకు వివరించారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ కొలికపోగు వెంకటేశ్వర్లు, మండల సచివాలయాల కన్వీనర్ లేళ్ల నాగేంద్ర రెడ్డి, సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం రంగారెడ్డి, సామినేని లక్ష్మీనారాయణ, అన్నెపాక నరసింహరావు, కనగాల రమేష్ పాల్గొన్నారు .

శ్రీనివాసునికి చందనం, డ్రైఫ్రూట్స్‌తో అలంకరణ

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):అక్షయ తృతీయను పురస్కరించుకుని చిట్టినగర్‌లోని పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో స్వామి వారు చందన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున స్వామి వారికి ఆలయ అర్చకులు రామరత్నమాచార్యులు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం చందనం, డ్రైఫ్రూట్స్‌లో జీడిపప్పు, కిస్మిస్, కర్జూర, బ్లూబెర్రీ, స్ట్రాబెరీ, ఆక్రూట్‌లతో సర్వాంగ సుందరంగా అలంరించారు. అనంతరం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించగా, ఆలయ కార్యవర్గ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఉభయదాతలు, భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. సాయంత్రం స్వామి వారికి పంచహారతుల సేవ నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే ప్రజలకు న్యాయం

విప్ ఉదయభాను



వెల్లుర్తిపాడు ప్రచారంలో పాల్గొన్న విప్ ఉదయభాను, నాయకులు

వెల్లుర్తిపాడు(పెనుగంచిప్రోలు): ఎన్నికలంటే ఐదేళ్లకొకసారి జరిగే తంతు కాదని.. రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించేవని ప్రభుత్వ విప్ వైఎస్సార్‌సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఇంతటి కీలకమైన ఈ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నుకోవడం ద్వారా ప్రజలు తమ బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మండలంలోని వెల్లుర్తిపాడు గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన ఉదయభాను గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆత్మీయంగా పలకరించి, అక్కున చేర్చుకున్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఐదేళ్లుగా గడప వద్దకే సంక్షేమ పథకాలను పంపించిన సీఎం జగనన్నను గెలిపించుకుంటేనే మళ్లీ వలంటీర్ ఆయా పథకాలు ఇంటివద్దనే అందుతాయని వివరించారు. కులమతాలు చూడకుండా, పార్టీలు చూడకుండా అన్నివర్గాలకు ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.



ఉదయభానుతో కరచాలనం చేస్తున్న వెల్లుర్తిపాడు మహిళలు



ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

చంద్రబాబు హామీలు నమ్మితే మళ్లీ జన్మభూమి కమిటీలు ప్రజల జీవితాలతో చెలగాట మాడతాయన్నారు. బాబు మేనిఫెస్టో అంతా బూటకమని, టీడీపీ కాపీ మేనిఫెస్టో ఎన్నికల వరకే ఉంటుందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేసిన సీఎం జగనన్న వస్తేనే సంక్షేమ పథకాలు పేదలందరికీ అందుతాయని వివరించారు. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలంతా మరోసారి మద్దతు పలికాలని ఆయన కోరు. ప్రచారంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, సర్పంచి నక్కా కమల, ఎంపీటీసీ సభ్యురాలు బారు సుధారాణి, సొసైటీ అధ్యక్షులు వేమూరి శేషగిరిరావు, గ్రామపార్టీ నాయకులు ఎస్.ప్రవీణ్, నాయకులు పొన్నం శివాజీ, జీతం వెంకయ్య, తోక కృష్ణ, పొన్నం కోటేశ్వరరావు, పోపూరి రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుది బూటకపు మేనిఫెస్టో

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



కంచికచర్లలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

కంచికచర్ల : టీడీపీ అధినేత చంద్రబాబు తన బూటకపు మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండతోక జగన్‌మోహనరావు విమర్శించారు. మోసపూరిత టీడీపీ నాయకులకు ప్రజలంతా ఓట్ల రూపంలో సరైన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన కంచికచర్లలో నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ఈ ప్రచార ర్యాలీ కంచికచర్లలోని నెహ్రూబొమ్మ సెంటర్ నుంచి ప్రారంభమై అంబేడ్కర్ నగర్, అరుంధతి నగర్, సంజీవనగర్, హనుమాన్‌పేట, తీగల బజారు, రామాలయం వీధి, జుజ్జూరు రోడ్డు, భావన థియేటర్, వసంత కాలనీ, గొట్టుముక్కలరోడ్డు, ఇందిరా కాలనీ తదితర ప్రాంతాల్లో కొనసాగింది. అంబేడ్కర్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఎన్నికల ర్యాలీలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ సీఎం జగనన్న సహకారంతో నందిగా మ నియోజకవర్గంలో వందలాది కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు.



ప్రచారంలో పాల్గొన్న నాయకులు



బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న డాక్టర్ జగన్‌మోహనరావు

సీఎం జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి మేలు చేకూరిందన్నారు. ఈ ఐదేళ్లలో మీ కుటుంబానికి మంచి జరిగితేనే తమను ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నందిగామ ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా 2018–19లో రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి రేటు 3.2 శాతంగా ఉంటే 2021–22 నాటికి 12.8 శాతానికి పెరిగిందని తెలిపారు. పారిశ్రామిక వృద్ధిరేటులో దేశంలోనే మూడోస్థానంలో నిలిచిందన్నారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ కంచికచర్ల పట్టణ కన్వీనర్ వేమా సురేష్ బాబు, సర్పంచి వేల్పుల సునీత, సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, ఎంపీటీసీ సభ్యులు వేమా రోజారమణి, బండారుపల్లి నాగపుష్పలీల, మాడుగుల మధుబాబు, గుగులోతు ఇందిర, అమర్లపూడి యోహాన్, దేవరకొండ గురవయ్య, గోగినేని వెంకటేశ్వరరావు, షేక్ షహజాన్ బేగం,వేల్పుల శ్రీనివాసరావు, మాడుగుల సామ్యేలు, శేషం మధుబాబు, మేకల బాబు, తంగిరాల సృజినీకుమార్, చట్టు రవీంద్ర, బర్రె శంకరరావు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

ప్రచార ర్యాలీలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



మాట్లాడుతున్న కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సి ఉందని కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్‌ఖాన్ అన్నారు. వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను గెలుపును కోరుతూ ఆపార్టీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాతపేట గడ్డ నుంచి ప్రారంభమైన ఈ ప్రచార ర్యాలీ పాత మున్సిపల్ కూడలి వరకు పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగింది. ఈ ర్యాలీకి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ఈసందర్భంగా కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ప్రజలకు మరింత మేలు చేకూరుతుందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో కంటికి కనిపించే అభివృద్ధి అంతా ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ద్వారానే సాధ్యమైందని గుర్తుచేశారు. కరోనాతో వణికిపోతున్న సమయంలో సైతం జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉదయభాను కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి అనేక మంది ప్రాణాలను కాపాడి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు కరువుకాటకాలతో అల్లాడిపోవడమే తప్ప సంక్షేమం ఎప్పుడూ జరగలేదన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింల కోసం నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఆ రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించిన బీజేపీతో నేడు చంద్రబాబు పొత్తుపెట్టుకున్నారని విమర్శించారు. సీఎం జగనన్న ముస్లింల పక్షపాతి అని పేర్కొన్నారు.మైనార్టీల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల పోలింగ్‌లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ హఫీజున్నీసా, వైఎస్సార్ సీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మెహబూబ్, ముస్లిం నాయకులు షేక్ జుబేర్, సత్తార్, సయ్యద్‌ఆలీ, ముజీబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, జాన్‌బాషా, ఖాదర్‌బాబు, ఎక్సైడ్ బాషా, గులాంనబీ, అక్బర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ముస్లిం నాయకులు, పార్టీ కార్యకర్తలు

సెక్టార్ అధికారులకు ప్రత్యేక శిక్షణ



నందిగామ: పోలింగ్ సిబ్బందితో సెక్టార్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని నందిగామ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు సూచించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సెక్టార్ అధికారులకు పోల్ డే మానిటరింగ్ సిస్టం(పీడీఎంఎస్)పై ప్రత్యేక శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా రవీంద్రరావు మాట్లాడుతూ పోలింగ్‌రోజున పీవో, ఏపీవో తదితర సిబ్బందితో సెక్టార్ అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు ఎన్నికల సరళిపై ప్రత్యేక మానిటరింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతంగా పూర్తయ్యేందుకు సిబ్బంది అంతా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు. తహశీల్దార్ సరస్వతి పాల్గొన్నారు.

దీవెన ఫౌండేషన్ ఆర్థిక సాయం

భవానీపురం(విజయవాడపశ్చిమ):గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఏడాదిన్నర వయసుగల చిన్నారి ఎలమండ్ల విహాశ్రీకి ఒకసారి బైపాస్ సర్జరీ చేశారు. ఈ క్రమంలో ఆ చిన్నారికి రెండవ పర్యాయం కూడా ఆపరేషన్ చేయాల్సి ఉంది. చిట్టినగర్‌కు చెందిన బాధితురాలు చిన్నారికి తండ్రి లేకపోవడంతో తల్లి అనూష కుమార్తె వైద్య ఖర్చుల కోసం దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించింది. దీంతో ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు వారి ఇంటికి వెళ్లి రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



ఆవుల నరసింహారావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్ ఉదయభాను



పార్టీలోకి చేరిన వారితో సామినేని వెంకటకృష్ణ ప్రసాద్

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన ముంజల రమణయ్య, అనుమాల యాదాద్రి, నెమలిపురి లక్ష్మణరావు, నెమలిపురి సందీప్ తదితరులు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని సూచించారు.

సొంతగూటికి ఆవుల..

జగ్గయ్యపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన ఆవుల నరసింహారావు వైఎస్సార్ సీపీలో చేరారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని ఉదయభాను ఆయనకు సూచించారు. పార్టీ కోసం కష్టపడి ప్రతిఒక్కరికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని ఉదయభాను పేర్కొన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఆపార్టీలో చేరారని, రోజుల వ్యవధిలోనే వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని తిరిగి వైఎస్సార్ సీపీలో చేరినట్లు ఆవుల నరసింహారావు తెలిపారు.



కండువాలు కప్పి పార్టీలోకి వేల్పుల రవికుమార్

పెనుగంచిప్రోలులో..

పెనుగంచిప్రోలు: టీడీపీ వారి మాయమాటలు నమ్మి గతంలో టీడీపీలో చేరిన తుఫాన్ కాలనీకి చెందిన కుంచపు కృష్ణ, ఉపేంద్ర దంపతులు, తమ్మిశెట్టి శ్రీనివాస్ తిరిగి సొంతగూటికి చేరారు. నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్ సమక్షంలో శుక్రవారం వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. రవికుమార్ వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయాలని సూచించారు.

వైఎస్సార్ సీపీదే విజయం : ఎమ్మెల్సీ



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్

నందిగామ టౌన్: ఈ ఎన్నికల్లో భారీమెజార్టీని సాధించడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి రానుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చందర్లపాడు మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 15 కుటుంబాలవారు టీడీపీని వీడి శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన రామన్నపేటకు చెందిన రాముడు, గోపి, పరమేశ్వరరావు, బడే హజరత్ (బాలకృష్ణ), రహీమ్, షరీఫ్, మన్నన్, సిద్దిక్, తాన్స బడే హజరత్‌లకు ఎమ్మెల్సీ అరుణ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ కుమార్ మాట్లాడుతూ సీఎం జగనన్న సంక్షేమ పాలనకు మెచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వెల్లువెత్తుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ ఖాళీ అవుతుందన్నారు. చంద్రబాబును, టీడీపీని ప్రజలు నమ్మడం లేదన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, నందిగామ ఎమ్మెల్యేగా డాక్టర్ జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ల విజయం నల్లేరు మీద నడకేనన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీకి ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంచికచర్ల ఎంపీపీ మలక్‌బషీర్, న్యాయవాది లక్ష్మీకాంత్, నాయకులు ఎండీ అమీన్, గౌస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌మోహనరావు ప్రచారానికి విశేష స్పందన



కంచికచర్లలో డాక్టర్ జగన్‌మోహనరావుకు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు



ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న పార్టీ నాయకులు, మహిళలు, యువతీయువకులు



కంచికచర్లలో ఎమ్మెల్యే జగన్‌మోహనరావుకు హారతిచ్చి దీవిస్తున్న మహిళలు



ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



పెద్దవరంలో మాట్లాడుతున్న డాక్టర్ జగన్‌మోహనరావు

వైఎస్సార్ సీపీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు శుక్రవారం కంచికచర్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు, కంచికచర్ల వాసులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలు హారతులిచ్చి జగన్‌మోహనరావును దీవించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ జగన్‌మోహనరావును, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలంటూ నాయకులు ప్రచారం నిర్వహించారు. -కంచికచర్ల

నందిగామలో భారీ వర్షం

నందిగామ: నందిగామ ప్రాంతంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం కురిసింది. 19మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నందిగామలో కురిసిన ఈవర్షంతో పట్టణ వాసులు సేదతీరారు.

క్లుప్తంగా

మాదిగలు వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలి

దొండపాటి సుధాకర్ మాదిగ



గండేపల్లి(కంచికచర్ల) : సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉండి ఆపార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆంధ్ర రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దొండపాటి సుధాకర్ మాదిగ పిలుపునిచ్చారు. కంచికచర్ల మండలంలోని గండేపల్లిలో శుక్రవారం మాదిగల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, పదేళ్లుగా ఆహామీని అమలుచేయడం లేదని దుయ్యపట్టారు. చంద్రబాబు సైతం గతంలో తాను వర్గీకరణ చేసి పెద్దమాదిగను అవుతానంటూ హామీ ఇచ్చి ఆతర్వాత విస్మరించారని విమర్శించారు. ఇచ్చిన హామీని నెరవేర్చని టీడీపీకి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మద్దతు తెలుపుతున్నారంటే మాదిగలను ఆయన చంద్రబాబుకు తాకట్టుపెడుతున్నట్లేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాదిగలంతా ఈ ఎన్నికల్లో వైఎసోస్సర్ సీపీ గెలుపునకు కృషిచేసి, టీడీపీకి గట్టిగా బుద్ధిచెప్పాలని సూచించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోట సత్యానందం, కనకపూడి వెంకటరత్నం, శ్రీరాం మల్లికార్జునరావు, సర్పంచి బొక్కా రవికుమార్, మార్కపూడి ఏసుపాదం, బొక్కా సుధాకర్, బొక్కా జయరాజు తదితరులు పాల్గొన్నారు.

సమర్థులైన వారిని ఎన్నుకోవాలి

మైలవరం: రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని సమర్థవంతంగా పాలించే నాయకులను ఓటర్లు ఎన్నుకోవాలని రిటైర్డ్ డెప్యూటీ తహసీల్దార్ దునకా వరప్రసాద్ అన్నారు. మైలవరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, మోస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలకు, యువతకు త్వరలో జరుగనున్న ఎన్నికలు, ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించారు. మహిళా చైతన్యం, మొదటిసారి యువత పాత్ర, మహిళా భద్రతకు ప్రాధాన్యత నిచ్చే ప్రభుత్వం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.

ఎస్ఆర్ఆర్‌లో జూన్ 28 నుంచి జాతీయ స్థాయి సెమినార్

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూన్ 28, 29వ తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సెమినార్ బ్రోచర్‌ను శుక్రవారం ఉన్నత విద్య కళాశాల కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసేందుకు సెమినార్‌లు దోహదపడతాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చే నెల 28, 29 తేదీల్లో 'మేథమెటికల్ మెథడ్స్, మోడల్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ మల్టిడిసిప్లినరీ రీసెర్చ్ అండ్ ఆక్వా కల్చర్ ఫ్రమ్ జెనెస్ టు ఎకోసిస్టమ్' అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆ సెమినార్‌లో రీసెర్చ్ ఆర్టికల్స్ అండ్ అబ్‌స్ట్రాక్ట్స్‌ను ఈనెల 11వ తేదీ నుంచి స్వీకరిస్తామని తెలిపారు.

ఆధ్యాత్మిక మార్గంపై చిన్నారులకు శిక్షణ

ఆటోనగర్(విజయవాడతూర్పు):చిన్నారులను చిన్నప్పటి నుంచే ఆధ్యాత్మికంగా తీర్చదిద్దితే మంచి మార్గాన నడుస్తారని ది సాల్వేషన్ ఆర్మీ చర్చి పాస్టర్ మేజర్ అబ్రహాం అన్నారు. గుణదల అరుల్‌నగర్‌లోని సాల్వేషన్ చర్చిలో వీబీఎస్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. సుమారు 100 మందికి పైగా చిన్నారులు హాజరయ్యారు. క్రైస్తవ గీతాలు ఆలపించారు. పాస్టర్ మేజర్ అబ్రహాం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి వేసవిలో వీబీఎస్ నిర్వహిస్తున్నారన్నారు. చిన్నారులకు బైబిల్‌లోని అంశాలపై పట్టు పెంచే విధంగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం నైపుణ్యత ప్రదర్శించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఐ.విజయకుమార్, సీహెచ్ కనకాంబ్రం, కె.రాజేష్, ఎస్.రాము, ఎం.బాబురావు, డి.రాజకుమార్, డి.ఇమ్మానుయేలు, వీబీఎస్ టీచర్స్ పాల్గొన్నారు.

అన్న సంతర్పణ సమితి సేవా కార్యక్రమాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు):అక్షయ, తృతీయ సందర్భంగా అన్న సంతర్పణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పాత ప్రభుత్వాస్పత్రి, కొత్త వంతెన సెంటర్ లలో అన్నదానంతోపాటు, పెరుగన్నం, మజ్జిగలను అందజేశారు. వేసవిని పురస్కరించుకుని చెప్పులు లేకుండా ప్రభుత్వాస్పత్రికి వచ్చిన పలువురి పాదరక్షలు పంపిణీ చేశారు. గొడుగులు, విసనకర్రలు అందిచారు. పేదలతో పాటు, వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు పంపిణీ చేశారు. వికలాంగులకు చేతికర్రలు అందచేశారు. దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు అధ్యక్షుడు గుండు దిలీప్ తెలిపారు. కార్యక్రమంలోట్రస్టు కార్యదర్శి పీఎస్ఆర్ మూర్తి, కోశాధికారి రాధాకృష్ణ, చిట్టూరి కుముదాకర్ పాల్గొన్నారు.



జగ్గయ్యపేట రూ.2.45కోట్లతో ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్



వత్సవాయిలోని సహకార సంఘ భవనం



నవాబుపేటలో సహకార సంఘంలో కౌంటర్లు

సహకార సంఘాలకు కార్పొరేట్ హంగులు

- రూ.9.98కోట్లతో సంఘాల అభివృద్ధి
- సొసైటీలకు నూతన భవనాల నిర్మాణం
- రైతుల కోసం గోడౌన్‌లు
- ప్రజలకు విస్తృత సేవలు
- స్వయంసమృద్ధి సాధించిన పీఏసీఎస్‌లు



ముండ్లపాడులో పీఏసీఎస్ తరుపున ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్

పెనుగంచిప్రోలు: జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు(పీఏసీఎస్) కార్పొరేట్ బ్యాంకుల స్థాయిలో నూతన హంగులు సమకూర్చుకున్నాయి. దశాబ్దాలుగా శిథిలమైన బిల్డింగ్‌లలో కొనసాగుతున్న పీఏసీఎస్‌లు నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ లుక్‌తో మెరిసిపోతున్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను రైతుల కోసం పీఏసీఎస్‌ల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషిచేశారు. గ్రామాలోని సహకారపరపతి సంఘాల బలోపేతం ద్వారానే రైతులకు మెరుగైన సేవలు అందించగలమని భావించి ఆయాసంఘాలకు రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆర్థికంగా చేయూతనిందించారు. దీంతో నియోజకవర్గంలోని ఆయా పీఏసీఎస్‌ల తమ గ్రామాల్లోని రైతుల కోసం భారీస్థాయిలో గిడ్డంగుల నిర్మాణం చేపట్టడంతోపాటు ధాన్యం సేకరణ, బ్యాంకింగ్ సేవలు, ఏటీఎం వసతి, జనరిక్ మందుల దుకాణాలు, పెట్రోలు బంకుల నిర్వహణ ద్వారా ఓవైపు ప్రజలకు సేవలందిస్తూనే..మరోవైపు ఆర్థికంగా లాభాలు గడిస్తూ స్వయంసమృద్ధిని సాధిస్తున్నాయి.

పీఏసీఎస్‌ల సేవలు విస్తృతి..

గతంలో కేవలం రైతు, డ్వాక్రా రుణాలకే పరిమితమైన సహకార సంఘాలు నేడు వినియోగదారులకు అనేక సేవలందిస్తున్నాయి. నూతన వ్యాపారాల ద్వారా అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. పెనుగంచిప్రోలు, ముండ్లపాడు సహకార సంఘాల తరుపున పెట్రోల్ బంక్ నిర్వహిస్తూ నెలకు రూ.లక్ష ఆదాయం అర్జిస్తున్నారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి సంఘాల తరుపున జనరిక్ ఔషద కేంద్రాలను నిర్వహిస్తూ తక్కువ ధరకే గ్రామస్తులకు మందులను అందిస్తున్నారు. జగ్గయ్యపేటలో రూ.2.45 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి నెలనెలా అదనపు ఆదాయం పొందుతున్నారు. నియోజకవర్గంలో మొత్తం 30 సహకార సంఘాలు, మూడు కేడీసీసీ బ్రాంచ్‌లు ఉన్నాయి. అన్నిటిలో ఈ ఐదేళ్ల సీఎం జగనన్న పాలనలో ఊహించని అభివృద్ధిని సాధించాయని చెప్పవచ్చు.

నియోజకవర్గంలో సహకార సంఘాల అభివృద్ధి ఇలా...

- జగ్గయ్యపేటలోని లార్జ్ స్కేల్ కోఆపరేటివ్ సొసైటీ కింద రూ.2.45 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- జగ్గయ్యపేటలోని కృష్ణా ఫార్మర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో రూ.15.75 లక్షలతో స్ట్రాంగ్ రూమ్, కౌంటర్ల ఏర్పాటు
- జగ్గయ్యపేటలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో రూ.26.25 లక్షలతో ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం, గ్రౌండ్ ఫ్లోర్ మరమ్మతులు
- జగ్గయ్యపేట కేడీసీసీ బ్రాంచ్‌లో రూ.7.92 లక్షలతో ప్రహరీ, మెట్ల నిర్మాణం
- జగ్గయ్యపేట మండలం బండిపాలెంలో రూ.39.05 లక్షలతో నూతన సంఘ భవనం, స్ట్రాంగ్ రూమ్, కాంపౌండ్‌వాల్, ఏటీఎం ఏర్పాటు
- జగ్గయ్యపేట మండలం పోచంపల్లిలో రూ.11.25 లక్షలతో స్ట్రాంగ్ రూమ్, క్యాస్ కౌంటర్, ప్రహరీ నిర్మాణం
- గౌరవరంలో రూ.9.25లక్షలతో క్యాష్ కౌంటర్, ఏటీఎం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం
- మల్కాపురంలో రూ.18.25 లక్షలతో నూతన భవనం, గోడౌన్ నిర్మాణం
- పెనుగంచిప్రోలు సహకార సంఘం రూ.18 లక్షలతో అభివృద్ధి
- అనిగండ్లపాడులో రూ.38.25 లక్షలతో నూతన సంఘ భవనం, గోడౌన్ మరమ్మతులు
- కొణకంచిలో రూ.9.95 లక్షలతో సంఘ భవనానికి మరమ్మతులు
- తోటచర్లలో రూ.33.80 లక్షలతో సంఘ నూతన భవనం, గోడౌన్, ప్రహరీ నిర్మాణం
- గుమ్మడిదూర్రులో రూ.24.75 లక్షలతో గోడౌన్ నిర్మాణం
- శనగపాడులో రూ.31.55లక్షలతో నూతన భవనం, గోడౌన్, ప్రహరీ నిర్మాణం
- కొళ్లికూళ్లలో రూ.10.95 లక్షలతో సంఘ భవన మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం
- ముండ్లపాడులో రూ.48.45 లక్షలతో సంఘ నూతన భవనం, మీటింగ్ హాల్, ప్రహరీ నిర్మాణం
- నవాబుపేటలో రూ.37.90 లక్షలతో నూతన గోడౌన్, స్ట్రాంగ్ రూమ్ నిర్మాణం.
- వత్సవాయిలో రూ.29.71 లక్షలతో ఫార్మర్స్ కమ్యూనిటీ హాల్, గోడౌన్ నిర్మాణం
- వత్సవాయి కేడీసీసీ బ్రాంచ్‌లో రూ.రూ.2.35 లక్షలతో ఏటీఎం ఏర్పాటు
- వత్సవాయి మండలం దబ్బాకుపల్లిలో రూ.25.50 లక్షలతో స్ట్రాంగ్ రూమ్, కౌంటర్ల ఏర్పాటు.
- పోలంపల్లిలో రూ.రూ.33.20లక్షలతో సంఘ నూతన భవనం, గోడౌన్, ప్రహరీ నిర్మాణం.
- చిట్టేలలో రూ.7.20లక్షలతో గోడౌన్ మరమ్మతులు
- లింగాలలో రూ.22.90లక్షలతో నూతన భవన నిర్మాణం, గోడౌన్‌కు మరమ్మతులు, కమర్షియల్ కాంప్లెక్స్
- గోపినేనిపాలెంలో రూ.19.90 లక్షలతో నూతన సంఘ భవనం. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు
- వేమవరంలో రూ.44.50లక్షలతో సంఘ స్ట్రాంగ్ రూమ్, రికార్డు రూమ్‌ల ఏర్పాటు, ప్రహరీ నిర్మాణం
- భీమవరంలో రూ.39.90 లక్షలతో నూతన సంఘ భవనం, గోడౌన్, ప్రహరీ నిర్మాణం
- కన్నెవీడులో రూ.30.25లక్షలతో సంఘ నూతన భవనం, స్ట్రాంగ్ రూమ్, గోడౌన్, క్యాష్ కౌంటర్ నిర్మాణం.
- నందిగామ మండలంలోని కొణతాత్మకూరులో రూ.26.15లక్షలతో నూతన సంఘ భవనం, ప్రహరీ నిర్మాణం
- మాగల్లులో రూ.8లక్షలతో సంఘ భవన మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం.
- నందిగామ మండలంలోని గోళ్లమూడిలో రూ.30లక్షలతో నూతన భవనం, గోడౌన్ నిర్మాణం.

ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం



జగ్గయ్యపేట: వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కాంకిస్తూ ఆపార్టీ నాయకులు జగ్గయ్యపేట మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పోచంపల్లిలో సర్పంచి బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, కె.అగ్రహారంలో సర్పంచి ఆవుల శ్రీనివాసరావు, అనుమంచిపల్లిలో పాతకోటి త్రివేణి నాయుడు, గండ్రాయిలో కొత్తపల్లి లూర్దుమేరితోపాటు ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా సామినేని ఉదయభానును, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా ముక్త్యాల గ్రామంలోని కేసీపీ కర్మాగారం కాలనీలో సామినేని ఉదయభాను కుమార్తె పద్మ ప్రియాంక, కోడలు కావ్య ఇంటింటా ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఉదయభానును మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా గంగానమ్మ పుట్టిన రోజు వేడుక

నున్న(విజయవాడరూరల్): గంగానమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా మూడవ రోజు గంగానమ్మ విగ్రహ పునఃప్రతిష్ట చేసిన రోజు, అక్షయ తృతీయ పురస్కరించుకొని నున్న గ్రామంలోని శ్రీకాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానం నుంచి 108 మంది భక్తులు మహిళలు, కన్యలు, జల బిందెలతో అమ్మవారికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. నున్న గ్రామంలో గంగానమ్మ అమ్మవారిని ప్రతిష్టించిన రోజు భక్తులు పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

టీడీపీకి ఓట్లేస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దవుతాయి

విలేకరులతో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్



మాట్లాడుతున్న కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, పక్కన వెంకటకృష్ణ ప్రసాద్, ముస్లిం నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: టీడీపీ, బీజేపీ కూటమికి ఓట్లేస్తే ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దుచేస్తారని కర్నూలు ఎమ్మెల్యే అబ్దుల్ హఫీజ్‌ఖాన్ అన్నారు. జగ్గయ్యపేటలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను ఎత్తేస్తామని బీజేపీ ముందుగానే ప్రకటించిన విషయాన్ని ప్రతి ఒక్క ముస్లిం గుర్తుపెట్టుకుని బీజేపీ, టీడీపీ, జనసేనలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ముస్లిం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని సీఎం జగనన్న బహిరంగసభలో ప్రకటించారని గుర్తుచేశారు. ప్రధాని మోడీ ముందు ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పే ధైర్యం ఉందా? అని చంద్రబాబును అని ప్రశ్నించారు. బీజేపీతో పొత్తులో ఉన్న చంద్రబాబుది రెండు నాల్కల ధోరణి అని విమర్శించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుతం ఆయన తనయుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల అభివృద్ధికి అండగా నిలిచారన్నారు. వైఎస్సార్ బిడ్డగా సీఎం జగనన్న ఇచ్చిన మాటకోసం ఎంతవరకైనా పోరాటం చేస్తారని గుర్తుచేశారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను జగ్గయ్యపేట అభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఈ ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా ఉదయభాను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలని ఓటర్లను కోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ ముజిబ్, పేట జామియా మసీదు కమిటీ ప్రతినిధి సయ్యద్ ఆలీ, ముస్లిం పెద్దలు గులాం నబీతదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహనరావు గెలుపు కోరుతూ ప్రచారం



వీరులపాడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



కంచికచర్లలో ప్రచారం చేస్తున్న నాయకులు

వీరులపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని తిరిగి మరోసారి గెలిపించుకుంటేనే సంక్షేమ పథకాలు అందరికీ సజావుగా అందుతాయని వీరులపాడు సర్పంచి కన్నమాల సురేష్‌బాబు అన్నారు. మండలంలోని వీరులపాడులో వైఎస్సార్‌సీపీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవా డ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)ల గెలుపు కోరుతూ ఆపార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు ఈవీఎంలో ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మరోమారు గెలిస్తేనే పేద ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎంపీగా కేశినేని శ్రీనివాస్ (నాని)లను గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో సూర్యదేవర వినయ్, శీలం లక్ష్మీప్రసన్న, మండూరి గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంచికచర్లలో..

కంచికచర్ల : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఓట్లేసి మరోసారి గెలిపించాలని ఆపార్టీ కంచికచర్ల నాయకుడు దేవరకొండ గురవయ్య అన్నారు.వైఎస్సార్ సీపీ విజయాన్ని కోరుతూ కంచికచర్లలో ఆపార్టీ నాయకులు శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈసందర్భంగా దేవరకొండ మాట్లాడుతూ సీఎం జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి కులమతాల తేడాలేకుండా పార్టీలకతీతంగా అర్హతే ఆధారంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందాలంటే ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకే ఓటేసి మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆపార్టీ నాయకులు ఎం పాండు, గోగినేని వెంకటేశ్వరరావు, నారిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

లిటిల్ బ్రెయిన్స్ స్కూల్‌కు ఎక్సలెన్స్ అవార్డు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):స్కూల్ ఎక్సలెన్స్-2024 అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని లిటిల్ బ్రెయిన్స్ స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ కాంక్లేవ్-2024 సమిట్‌లో ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) న్యూఢిల్లీ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారామ్ నుంచి ఈ అవార్డును తాను అందుకున్నానని ఫణి ప్రసాద్ ముక్తేవి ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో అనుసరిస్తున్న సూక్ష్మ బోధన పద్ధతులు, ఆధునిక విధానాలు, పరిమిత సంఖ్యలో తరగతి గదిలో విద్యార్థులను చేర్చుకుని ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలిసేలా ప్రత్యేక కార్యక్రమాలు, సృజనాత్మకత పెంచే శిక్షణ తరగతులు నిర్వహించడం వల్లే ఈ అవార్డు పొందామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సీఈవో పి.రాజాబాబు ఈ కార్యక్రమానికి ప్యానల్ స్పీకర్‌గా హాజరై తమను అభినందించారని స్కూల్ ప్రిన్సిపాల్ సుధాప్రవీణ పేర్కొన్నారు. అవార్డు పొందటానికి కారకులైన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ఫణి ప్రసాద్ ముక్తేవి, సుధా ప్రవీణ కృతజ్ఞతలు తెలిపారు.

ఉదయభాను రోడ్‌షోకు బ్రహ్మరథం



చిల్లకల్లులో ప్రజలకు అభివాదం చేస్తున్న సామినేని ఉదయభాను



ఉదయభానును సత్కరిస్తున్న నవాబుపేటవాసులు

చిల్లకల్లు(జగ్గయ్యపేట): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్లుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సుపరిపాలన అందించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన చిల్లకల్లులో రోడ్డు షో నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. మోడల్ నియోజకవర్గంగా కూడా తీర్చిదిద్దానని ప్పారు. గత టీడీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశానని వివరించారు. ప్రజలు అభివృద్ధిని చూడాలి తప్ప మోసాలను నమ్మకూడదని చెప్పారు. చంద్రబాబు మాటలు నమ్మితే నట్టేట మునిగినట్లేనని పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పించడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు. చిల్లకల్లు నుంచి వైరా రోడ్డు, విజయవాడ రోడ్డు మీదుగా ఎస్సీ కాలనీ వరకు నిర్వహించిన రోడ్డు షోకు ప్రజల నుంచి విశేషస్పందన లభించింది.

ప్రచారంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం కన్వీనర్ సంపత విజిత, మండల కన్వీనర్ మండ శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కన్వీనర్ సుంకర వేణు, మహిళా నాయకురాలు ముత్తినేని శిరి, గ్రామ నాయకులు వెంటేశ్వర్లు, రాజు, జీవరత్నం, ఇబ్రాయిల్, గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట(పెనుగంచిప్రోలు): ఎన్నికల వేళ మోసపూరిత హామీలతో మళ్లీ వస్తున్న టీడీపీ కూటమి నేతలను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. వైఎసోస్సర్ సీపీ జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలని కోరుతూ మండలంలోని నవాబుపేటలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన ఉదయభానుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనపై పూలవర్షం కురిపించి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. మహిళలు హారతులచ్చి ఉదయభానును ఆశీర్వదించారు. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. సీఎం జగనన్న పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కూడా తన పాలనలో మంచి జరిగితేనే ఓటు వేయమని ప్రజలను కోరారని, అలా అడిగే దమ్మున్న నాయకుడు ఈ దేశంలో ఎవరూ లేరన్నారు. సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల జీవన ప్రమాణాలు పెంచిన సీఎం జగనన్నకు మనమంతా అండగా ఉండాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్నను సీఎం చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీ విజయానికి అండగా నిలవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామ సర్పంచి గొర్రెముచ్చు మేరీ, ఎంపీటీసీ సభ్యురాలు మాతంగి శాంతకుమారి, డీసీఎంఎస్ డైరక్టర్ గింజుపలి రవికుమార్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు గింజుపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపత్ విజిత, బీసీ సంక్షేమసంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోసూరి ప్రహ్లాద్‌గౌడ్, గ్రామ నాయకులు గింజుపల్లి మధు, చింతా నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెంజిసర్కిల్‌లో చలివేంద్రం ఏర్పాటు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే బెంజిసర్కిల్‌లో వేసవిలో దాహార్తిని తీర్చేందుకు కాకాని ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శుక్రవారం ట్రాఫిక్ పోలీసులతో కలిసి సమితి చైర్మన్ డాక్టర్ తరుణ్ కాకాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకాని ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా వేసవిలో పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు.

ఉదయభాను ప్రచారానికి విశేష స్పందన



నవాబుపేటలో ఉదయభానుపై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు



చిల్లకల్లులో ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఉదయభాను



ప్రసంగిస్తున్న ఉదయభాను, నాయకుల అభివాదం



ప్రచార ర్యాలీలో పాల్గొన్న నాయకులు